నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్
నారాయణపేట

శనివారం 4 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 4, 2023

MAHABUBNAGAR NARAYANPET

పేజీలు : 12 PAGES




కారు గుర్తుకు ఓటేయాలని మహబూబ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



కొల్లాపూర్‌లో బీఆర్ఎస్ తరపున నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి విజయ

లోపలి పేజీల్లో..

## నామినేషన్ల ఘట్టం మొదలైంది

- ఉమ్మడి జిల్లాలో తొలి రోజు ఆరు నామినేషన్లు
- ఐదు నియోజకవర్గాల్లో బోణీ
- కొల్లాపూర్‌లో రెండు, కల్వకుర్తి, కందనూలు, అలంపూర్, పాలమూరులో ఒక్కోటి దాఖలు
- ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన ఆయా జిల్లాల కలెక్టర్లు

4

## నవాబ్‌పేట పీఎస్‌లో ఏసీబీ దాడులు

- ఎస్సై అవినీతి ఆరోపణలపై విచారణ
- భూతగాదా కేసు నుంచి తప్పించేందుకు రూ.2 లక్షల ఒప్పందం?
- మల్కాపూర్ వాసి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ
- ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్

2

# నీరాజనం

ఎన్నికల ప్రచారంలో కారు జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నది. గుండెల నిండా గులాబీ జెండా రెపరెపలాడుతున్నది. గ్రామాలు, పట్టణాలను గులాబీ దండు ముంచెత్తుతున్నది. స్వచ్ఛందంగా తరలివస్తున్న జనజాతరతో ప్రచారం హోరెత్తుతున్నది. బీఆర్ఎస్ అభ్యర్థులు నిత్యం ప్రజలతో మమేకమవుతుండడంతో అభిమాన నాయకులకు బ్యాండ్ బాజాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలుకుతున్నారు. మహిళలు మంగళహారతులతో నీరాజనం పడుతున్నారు. జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అన్న నినాదాలు మార్మోగుతున్నాయి. శుక్రవారం ఉమ్మడి జిల్లాలో గులాబీ శ్రేణుల ప్రచారం జోరుగా సాగింది. వనపర్తిలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, మహబూబ్‌నగర్, హన్వాడ మండలంలో క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అలాగే కొత్తకోట మండలంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మక్తల్, కృష్ణ మండలాల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, దామరగిద్ద మండలంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, తెలకపల్లి మండలంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, కడ్తాల మండలంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మల్దకల్ మండలంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, రాజోళి, వడ్డేపల్లి మండలాల్లో ఎమ్మెల్యే అబ్రహం పాల్గొన్నారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ.. ప్రతిపక్షాల తీరును ఎండగడుతున్నారు.

– నెట్‌వర్క్, మహబూబ్‌నగర్, నవంబర్ 3

- ఉమ్మడి జిల్లాలో కారు.. ప్రచార హోరు
- జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్న బీఆర్ఎస్
- జనజాతరను తలపిస్తున్న పల్లెలు, పట్నాలు
- నిత్యం ప్రజలతో మమేకమవుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు
- ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు
- మార్మోగుతున్న జై కేసీఆర్ నినాదాలు
- సీఎం కేసీఆర్ వెంటే మేమంటూ మద్దతు



దామరగిద్దలో ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



నీ గెలుపు ఖాయం బిడ్డా అంటూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు



కొత్తకోటలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



దాసర్‌దొడ్డి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

